నిజం మా నైజం..!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 13 | ఆదివారం, 14 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# స్కూల్ డ్రెస్.. అదుర్స్!

## రంగుమారిన బడి దుస్తులు



- షర్టులు, టాప్‌లు లైట్ బ్లూ కలర్
- ప్యాంట్, బాటమ్స్ డార్క్ బ్లూ
- ఆరో తరగతి నుంచి బోయ్స్‌కు ప్యాంట్
- ఈ ఏడాది 17.77 లక్షల మందికి కొత్త యూనిఫామ్
- తెలంగాణ విద్యా శాఖ కీలక నిర్ణయం

4





తెలంగాణలో పాఠశాలలు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్‌లో కీలకమైన మార్పులు చేసింది. ముఖ్యంగా రంగుల డిజైన్‌ను పూర్తిగా మార్చింది. పాత రెడ్ యాష్ కలర్ డ్రెస్సులకు బదులుగా కొత్త రంగు దుస్తులు రానున్నాయి. అబ్బాయిల షర్టులు, అమ్మాయిల టాప్స్ లైట్ బ్లూ కలర్‌లో ఉండగా, అబ్బాయిల ప్యాంట్లు, అమ్మాయిల బాటమ్స్ ముదురు నీలం రంగులో ఉంటాయి. అలాగే 6, 7 తరగతుల అబ్బాయిలకు ప్యాంట్లు తప్పనిసరి చేస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది ఇచ్చిన యూనిఫామ్స్ ఆకర్షణీయంగా లేవని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ డిజైన్ మార్పులు చేసినట్లు సమాచారం.

## పట్టాల పంపిణీతో భావితరాలకు శాశ్వత భూ హక్కులు



**ములుగు: వాస్తవ తెలంగాణ** భూములకు పట్టాల పంపిణీ ద్వారా భావితరా లకు శాశ్వత భూ హక్కులు కల్పించనున్నామని, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమంలో మండలంలోని గిత్తూర్‌తండా, కొడిశాలకుంట, ముద్దునూరుతండా, రామచంద్ర పూర్, భూపాల్‌నగర్, శివతండా గ్రామ పంచాయ తీల పరిధిలోని ప్రజల నుంచి మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంవత్సరాలు గా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంద న్నారు. ప్రత్యేకంగా రామచంద్రపూర్ గ్రామ పరిధిలో సుమారు 10,600 ఎకరాల భూములకు సంబంధిం చిన 30నుంచి 40సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి, సీఎం చేతుల మీదుగా రైతులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అలాగే, రైతులకు పూర్తి స్థాయిలో వ్యవసాయ భరోసా కల్పించేందుకు రెండు పంటలకు సమృద్ధిగా సాగునీరు అందించే ప్రత్యేక ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తోందని తెలిసారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ త్వరిత గతిన పరిష్కార చర్యలు చేపడుతున్నామని అన్నారు.

మోడీకి ఎదురుతిరిగితే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావా? 2

కాంగ్రెస్ కుట్రల వల్లే మీనాక్ష నామినేషన్ తిరస్కరణ 2

## అర్హుల ఓట్లు పోవద్దు.. దొంగ ఓట్లు ఉండొద్దు

- ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి
- బెంగాల్‌లో 95 లక్షల ఓట్లు తొలగించారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వాస్తవ తెలంగాణ** ఎస్ ఐ ఆర్ ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ నెలలో ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తలు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూడాలని ఒక్క దొంగ ఓటు కూడా ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐ ఆర్ ప్రక్రియ లో చాల అవకతవకలు జరిగాయని తెలుస్తుందన్నారు. వెస్ట్ బెంగాల్లో 95 లక్షల ఓట్లు తొలగించాలని బీహార్లో 65 లక్షల కోట్లు తొలగించారని తమిళనాడులోని ఒక్క స్టాలిన్ నియోజకవర్గం లోని 80 వేల ఓట్లు తొలగించారన్నారు. వెస్ట్ బెంగాల్లో 25 లక్షల మంది ప్రజలు తమ ఓటు హక్కును తీసివేసారని న్యాయస్థానాలకు వెళ్లారన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ తులా ఉమ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మీనాక్షికి వెన్నుపోటు.. పొడిచారు



- రైతు బంధుకు రామ్ రామ్
- రాహుల్ బంధుకు రైట్ రైట్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వాస్తవ తెలంగాణ** సొంత పార్టీ నేతలకే వెన్నుపోటు పొడిచిన ఘనుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని స్వయంగా కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గుర్యేలా బిజెపి నేతలకు సమాచారం అందించిన మోసకారి రేవంత్ రెడ్డి అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను రేవంత్ రెడ్డి మోసగించారన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ గుర్యే సమాచారం బిజెపి నేతలకు అందించి సొంత పార్టీ నేతనే నట్టేట ముంచిన సీఎం రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి మోసగించాడన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచి రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ పై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లిపోయాడని అందువల్లే అభివృద్ధి చేయలేకపోతున్నానని అబద్దాలు చెబుతున్నాడన్నారు. కెసిఆర్ అప్పులు చేస్తే ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఉమ్మడి కరీంనగర్ తో పాటు చాలా జిల్లాలకు సాగునీరు అందించారన్నారు. కేసీఆర్ అప్పులు చేస్తే 200 రూపాయలు ఉన్న పింఛను రెండు వేలకు పెంచారని, 15 లక్షల మంది ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి పథకం అందించారన్నారు. రేవంత్ రెడ్డి రెండున్నర ఏళ్లలో అప్పు చేసి ఒక్క ఇటుక కూడా పేర్చ లేదన్నారు.

### రాహుల్ బందు స్టార్ట్ చేశారు

రైతుబందుకు రామ్ రామ్ చెప్పి రాహుల్ బంధు స్టార్ట్ చేశారు. ప్రతి నెల ఢిల్లీకి కప్పం కడుతూ తన పదవిని రెన్యువల్ చేసుకుంటున్నారన్నారు. రైతాంగానికి రైతు బంధు ఎగ్గొట్టారని 4000 పింఛన్ అందించడం లేదు. విద్యార్థినిలకు స్కూటీలు పంపిణీ లేదు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం లేదు. ఇచ్చిన ఒక హామీ కూడా అమలు చేయడం లేదు.

# కాంగ్రెస్ కుట్రల వల్లే మీనాక్ష నామినేషన్ తిరస్కరణ



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు కాంగ్రెస్ కుట్రలే ముమ్మాటికీ కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ద్రోహం ఎవరు చేశారో కాంగ్రెస్ వాళ్లే తెలుసుకోవాలని అన్నారు. ఆమెపై ఉన్న కేసు వివరాలు బీజేపీ నేతలకు ఎవరు అందించారో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు చెప్పారు. ఆయన ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారని అన్నారు. మానసిక రోగి మాత్రమే హిట్లర్ స్ఫూర్తి అంటారని విమర్శించారు. శ్రీధర్ బాబు హిట్లర్ వ్యాఖ్యలను సమర్థించడం జాలి కలుగుతున్నదని అన్నారు. హైదరాబాద్ వర్షాలపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదమని చెప్పారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయన పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఉన్న సిటీని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

**హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ**

హైడ్రాను అన్ని సమస్యలకూ జిందా తిలస్మాత్ లెక్క చూపిస్తున్నారనీ, పూడికతీత, వరద, చెరువుల నిర్వహణ ఇలా అన్నింటికీ హైడ్రా పేరే చెప్తున్నారని విమర్శించారు. కానీ హైడ్రా బ్లాక్‌మెయిలింగ్, డబ్బుల వసూళ్లకు తప్పించి ఇంకే పని చేయడం లేదన్నారు. నిజంగానే హైడ్రా ద్వారా లక్ష ఎకరాలు రక్షించి ఉంటే, వాటిని అమ్మి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**నెలాఖరులో సభ్యత్వ నమోదు ప్రారంభం**

ఈనెలాఖరులో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుంని కేటీఆర్ చెప్పారు. ఆ తర్వాత కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకుంటామన్నారు. లోపాలను సరిచేసుకుని ముందుకు పోతున్నామనీ, ఆత్మపరిశీలన చేసుకున్నామని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు భవిష్యత్తులో జరగకుండా ఉంటాయని చెప్పారు.

**జమిలి ఎన్నికలు ఉండకపోవచ్చు**

వచ్చే నెల నుంచి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగే అవకాశం ఉన్నదని కేటీఆర్ అన్నారు. ఎవరు ఎక్కడ, ఏ నియోజకవర్గంలో పోటీ చేస్తారో ఎవరికీ తెలియదన్నారు. జాతీయ స్థాయిలో డీలిమిటేషన్ జరగకున్నా, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సి ఉందని చెప్పారు. జమిలి ఎన్నికలు ఉండకపోవచ్చని అన్నారు. దక్షిణ భారతదేశ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉంటే డీలిమిటేషన్‌కి మద్దతు ఇస్తామన్నారు.

**రూ.వందల కోట్లతో రేవంత్ రెడ్డి రాజసౌదం**

రాష్ట్ర ప్రభుత్వం భారీగా అమ్ముతున్న భూముల నుంచి వచ్చే నిధులు ఎక్కడ పోతున్నాయో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రూ.నాలుగు లక్షల కోట్ల అప్పు తెచ్చి వాటిని ఎక్కడ పంపిందో చెప్పాలన్నారు. సీఎం రూ.200 కోట్లతో రాజసౌధాలు కట్టుకుంటున్నారని ఆరోపించారు. సీఎం రాజప్రసాదానికి సంబంధించిన నిర్మాణ జీవోలు అన్నింటినీ రహస్యంగా ఉంచుతున్నారని అన్నారు. మోడీ పాలనలో దేశానికి ఒరిగిందేం లేదు నరేంద్ర మోడీ 12 ఏండ్ల పాలనలో దేశానికి ఒరిగిందేం లేదని కేటీఆర్ విమర్శించారు. 12 కాలంలో ఒక్క హామీని కూడా నిలుపుకోలేదని అన్నారు. అందరికీ ఇల్లు, ఇంటింటికీ నీళ్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, రైతన్నల ఆదాయం రెట్టింపు వంటి ప్రతి అంశంలోనూ కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.

# మోడీకి ఎదురుతిరిగితే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావా?



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను బీజేపీ ఆదర్శంగా తీసుకుందనీ, ఆ పార్టీ నేతలు కిమ్ జోంగ్ ఉన్న మాదిరిగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయనీ, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై ఆయన విమర్శలు చేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సభకు హైదరాబాద్‌లో అనుమతి నిరాకరించిన అంశంపైనా సీఎం స్పందించారు. "మధ్యప్రదేశ్‌లో బీజేపీకి సరిపడా సంఖ్యా బలం లేకపోయినా.. రాజ్యసభ స్థానానికి మూడో అభ్యర్థిని పోటీకి పెట్టారు. ఇప్పటి వరకు బీజేపీ ఓటు చోరీ మాత్రమే చేసింది. ఇప్పుడు సీట్ చోరీ కూడా మొదలుపెట్టింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్టు నిరూపించాలి. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వారే నాకు చెప్పారు. పోలవరం కోసం 4 మండలాలను ఏపీలో కలిపారు. అదే రీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1,500 ఎకరాలు సాధించలేరా? మహారాష్ట్రను ఒప్పించే వరకు కేబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా? ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్టు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారు. తెలంగాణకు వచ్చి వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉంది. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో తెలంగాణ మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలి. ప్రధాని మోడీనే నన్ను కౌగిలించుకున్నారు.. నేను కాదు. హిట్లర్ నాకు ఆదర్శమని నేనెప్పుడూ చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా హిట్లర్ ఆదర్శమని అంటారా?మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద చర్చ జరగలేదు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

- హుజురాబాద్‌లో బీఎల్‌ఏల అవగాహన, శిక్షణ సదస్సులో కూన శ్రీశైలం గౌడ్
- ఎన్నికల నిర్వహణలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకం
- ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ సాయి రెడ్డి గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏ) అవగాహన మరియు శిక్షణ సదస్సు ఉత్సాహభరితంగా జరిగింది. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఎల్‌ఏ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఆయన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని, ఓటరు జాబితాల పరిశీలనలో చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నకిలీ ఓటర్ల తొలగింపు, అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియలో అధికారులు, బూత్ లెవల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సులో బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధతపై నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.



# వర్షపు నీటిని ఒడిసిపట్టడమే భూగర్భ జలాలకు భరోసా

**మొతినగర్‌లో ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమం**
**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపు**
**వాన నీటిని భూమిలోకి మళ్లిస్తే బోర్లలో నీటి లభ్యత పెరుగుతుంది**
**వరదల నివారణకు, నీటి సంరక్షణకు సమర్థ మార్గం**
**పోస్టర్ ఆవిష్కరించిన సేవ్ సంస్థ అధినేత విజయరామ్**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జల మట్టాలను కాపాడుకోవాలంటే వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం అత్యవసరమని నీటి సంరక్షణ నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో మొతినగర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో "ఇంకుడు గుంతలు తవ్వండి -- వర్షపు నీటిని ఒడిసిపట్టండి" అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను సేవ్ సంస్థ అధినేత విజయరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వర్షపు నీటి సంరక్షణ వల్ల భవిష్యత్ తరాలకు తాగునీటి భద్రత కల్పించవచ్చని వక్తలు పేర్కొన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో, కాలనీల్లో వర్షపు నీరు పారిపోయే ప్రాంతాల్లో సుమారు మూడు అడుగుల వెడల్పు, నాలుగు నుంచి ఆరు అడుగుల లోతుతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. గుంతలను కంకర, ఇసుక, ఇటుక ముక్కలతో నింపడం ద్వారా వర్షపు నీరు వేగంగా భూమిలోకి ఇంకి భూగర్భ జలాలను పునరుద్ధరిస్తుందని వివరించారు. వానాకాలం ప్రారంభానికి ముందే ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేస్తే బోర్లు, బావుల్లో నీటి లభ్యత పెరగడంతో పాటు వర్షాల సమయంలో నీటి నిల్వలు, స్థానిక వరదల సమస్య కూడా తగ్గుతుందని తెలిపారు. నీటి సంరక్షణను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త, పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, నీటి వనరుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక ఇంకుడు గుంతను నిర్మించి వర్షపు నీటిని భూమిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంపొందించి, భూగర్భ జలాల పరిరక్షణకు సామూహిక కృషి అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

- ✱ఎన్‌ఓటీ--జీడిమెట్ల పోలీసుల సంయుక్త ఆపరేషన్ విజయవంతం
- ✱చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేవని గుర్తింపు
- ✱జోగిపేట డిపోర్టేషన్ కేంద్రానికి తరలింపు
- ✱అక్రమ వలసదారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసుల హెచ్చరిక









**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** అక్రమ వలసదారులపై కఠిన చర్యలు కొనసాగిస్తున్న జీడిమెట్ల పోలీసులు మరో కీలక విజయాన్ని నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం, నిఘా వర్గాల నుంచి అందిన పక్కా ఆధారాల మేరకు ఎస్‌ఓటీ కూకట్‌పల్లి జోన్ సిబ్బంది, జీడిమెట్ల పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏడుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, గజులరామారం--జీడిమెట్ల పరిధిలోని హెచ్‌ఏఎల్ ప్రాంతంలోని ఓ అద్దె ఇంట్లో కొందరు విదేశీయులు అనుమానాస్పదంగా నివసిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అక్కడ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ఏడుగురు బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, భారత దేశంలో నివసించేందుకు అవసరమైన చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేదా ఇతర ప్రయాణ అనుమతి పత్రాలు ఎవరి వద్దా లేవని తేలింది. ప్రాథమిక దర్యాప్తులో వారు అక్రమంగా భారతదేశంలోకి ప్రవేశించి, దేశంలోని వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు వెల్లడైంది. దీంతో కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు సంబంధిత చట్టాల ప్రకారం వారిపై నిర్బంధ, కదలికల నియంత్రణ చర్యలు అమలు చేశారు. అనంతరం వారిని మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ కేంద్రానికి తరలించారు. సంబంధిత అధికారుల ధృవీకరణ, చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం వారిని బంగ్లాదేశ్‌కు బహిష్కరించి స్వస్థలాలకు పంపించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ వలసలు, విదేశీయుల చట్టవిరుద్ధ నివాసాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న పోలీసు శాఖ, ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు, ప్రత్యేక ఆపరేషన్లు భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో జీడిమెట్ల పోలీసు బృందం, ఎస్‌ఓటీ సిబ్బంది అప్రమత్తత, నిఘా సామర్థ్యం, సమన్వయ కృషి కీలక పాత్ర పోషించాయని ఉన్నతాధికారులు అభినందించారు.

# దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఘనంగా పేరేడ్ కార్యక్రమం

- -రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఆకట్టుకున్న వేడుక
- -బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జీ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు హాజరు
- -మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలతో కలిసి పాల్గొన్న రావుల శేషగిరి
- -జాతీయ భద్రత, దేశభక్తి స్ఫూర్తిని చాటిన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ లో భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సందర్భంగా నిర్వహించిన పేరేడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రవు , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రముఖ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ రక్షణలో సాయుధ దళాల సేవలను కొనియాడుతూ నిర్వహించిన ఈ పేరేడ్ కార్యక్రమం దేశభక్తి భావాలను మరింత పెంపొందించేలా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సేవా తత్వం, దేశ భద్రత పట్ల వారి అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆర్జీకే కాలనీలో సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద్ ఆకస్మిక పర్యటన

- -త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
- -చిరు వ్యాపారుల ఉపాధికి భంగం కలగకుండా చర్యలు
- -కాలనీ సంక్షేమ సంఘం భవనం, రోడ్ల నిర్మాణ అంశాలపై సమీక్ష
- -ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని స్పష్టం





**జగద్గిరిగుట్ట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గా రావు....** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) కాలనీలో నెల కొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం విస్తృతంగా పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ప్రధానంగా త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సంక్షేమ సంఘం భవన నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి సమస్యలను కూడా వివరించారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ కార్పొరేటర్ జగన్‌తో కలిసి కాలనీలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కాలనీ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచి ంచారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. చిరు వ్యాపారుల సమస్యపై స్పందిస్తూ, ఉపాధి కోసం చిన్నచిన్న దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, చిరు వ్యాపారుల సమస్యను కూడా సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, యువ కులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాంబవంతుని గుడి స్థలంపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

- కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని దళిత సంఘాల డిమాండ్
- స్థలాన్ని రక్షించేందుకు ఐక్యంగా పోరాడతామని హెచ్చరిక
- చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్న నాయకులు




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** జగద్గిరిగుట్టలోని జాంబవంతుని గుడి స్థలాన్ని కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తూ, ఆ స్థలాన్ని పరిరక్షించేందుకు దళిత సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తాయని నాయకులు హెచ్చరించారు. ఈ అంశంపై శనివారం నిర్వహించిన సమావేశంలో పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాంబవంతుని గుడి స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని విక్రయించి నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయమై ఇటీవల కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినప్పుడు రెవెన్యూ అధికారులు వాటిని తొలగించారని గుర్తు చేశారు. అయినప్పటికీ మళ్లీ మళ్లీ కబ్జా యత్నాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాంబవంతుని గుడి స్థలంపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జాంబవంతుని గుడి స్థలాన్ని విక్రయించేందుకు లేదా కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దొరవి బాబు, రాములు, ఎంఆర్పీఎస్ నాయకులు అల్వాల భాస్కర్, ఆర్టీసీ బాబు, ముఖేష్, రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.




# స్కూల్ డ్రెస్.. అదుర్స్!




ప్రస్తుతం తెలంగాణలో పాఠశాలలు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వపాఠశాలల యూనిఫామ్స్‌లో కీలకమైన మార్పులు చేసింది. ముఖ్యంగా రంగుల డిజైన్‌ను పూర్తిగా మార్చింది. పాత రెడ్ యాష్ కలర్ డ్రెస్సులకు బదులుగా కొత్త రంగు దుస్తులు రానున్నాయి. అబ్బాయిల షర్టులు, అమ్మాయిల టాప్స్ లైట్ బ్లూ కలర్‌లో ఉండగా, అబ్బాయిల ప్యాంట్లు, అమ్మాయిల బాటమ్స్ ముదురు నీలం రంగులో ఉంటాయి. అలాగే 6, 7 తరగతుల అబ్బాయిలకు ప్యాంట్లు తప్పనిసరి చేస్తూ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది ఇచ్చిన యూనిఫామ్స్ ఆకర్షణీయంగా లేవని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ డిజైన్ మార్పులు చేసినట్లు సమాచారం. కొత్త యూనిఫామ్ చొక్కా ముందు జేబు, చేతులపై ముదురు నీలం రంగు పట్టీలు ఉంటాయి. బాలికల పంజాబీ డ్రెస్ చొక్కా చేతులపై, వేయిస్ట్ కోట్ వద్ద ముదురు నీలం రంగు పట్టీలు ఉంటాయి. ప్రభుత్వంలోని అన్ని స్థానిక సంస్థల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, పట్టణ రెసిడెన్షియల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న మొత్తం 17,77,174 మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం కోసం రెండు జతల కొత్త యూనిఫామ్స్ అందిస్తారు.

వాస్తవ తెలంగాణ

### ఎండల తీవ్రతతో

మొదట 2026 జూన్ 12న స్కూల్ సమ్మర్ బ్రేక్ తర్వాత బడులు తెరవాలని ప్లాన్ చేసినప్పటికీ, ఎండల తీవ్రత దృష్ట్యా సోమవారం జూన్ 15 నుండి పాఠశాలలు ప్రారంభమవుతాయి. 2 02 627 విద్యా సంవత్సరం అప్పుడే మొదలవుతుంది. జూన్ 13, 14 తేదీలు వీకెండ్ హాలిడేస్ కాబట్టి, జూన్ 15 నుండి స్కూల్స్ నడుస్తాయని ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ స్పష్టం చేశారు. మరోవైపు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును కనీసం 10 శాతం పెంచాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులకు లక్ష్యాలను కూడా నిర్ణయించారు.

### డైట్ లో కూడా మార్పులు

ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతిరోజూ ఉచిత బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనంతో పాటు పోషక విలువలున్న ఆహారాన్ని అందిస్తారు. విజయ డైరీ ద్వారా వారంలో మూడు రోజులు పాలు పంపిణీ చేస్తారు. మిగిలిన రోజుల్లో రాగి మాల్ట్ వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఇస్తారు. ఆహార నాణ్యతను పర్యవేక్షించడానికి, సరఫరాలో ఇబ్బందులు లేకుండా చేయడానికి డిజిటల్ ట్రాకింగ్ విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు.




# ప్రభుత్వ భూమి ఆక్రమణ ఆరోపణలు.. ఫిరోజ్ ఖాన్‌పై కేసు

- గాజులరామారంలోని ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు
- నిర్మాణం తొలగించేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులకు అడ్డంకులు
- విధుల నిర్వహణలో ఆటంకం కలిగించారంటూ ఫిర్యాదు
- బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపట్టినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు నెహ్రూ నగర్‌కు చెందిన ఫిరోజ్ ఖాన్‌పై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. మండల రెవెన్యూ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సంబంధిత సెక్షన్ల కింద క్రైమ్ నంబర్ 558/2026గా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గాజులరామారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 79లో ఉన్న ప్రభుత్వ భూమిని ఫిరోజ్ ఖాన్ అక్రమంగా ఆక్రమించి అక్కడ అనధికారిక నిర్మాణం చేపట్టినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో జూన్ 11న సంబంధిత నిర్మాణాన్ని తొలగించేందుకు రెవెన్యూ అధికారులు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అధికారుల చర్యలను ఫిరోజ్ ఖాన్ అడ్డుకున్నారని, వారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా నిర్మాణాన్ని కూల్చివేస్తే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిస్తూ అధికారులను బెదిరించినట్లు ఆరోపించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు ఆధారంగా ప్రభుత్వ అధికారులను వారి విధుల నిర్వహణలో అడ్డుకోవడం, బెదిరించడం తదితర ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు అనంతరం తదుపరి చర్యలు చేపడతామని పోలీసులు వెల్లడించారు.

# ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్ హిల్స్‌లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు..

-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ పరిధిలోని కురుమనగర్, ఉప్పల్ హిల్స్ కాలనీల్లో రూ.2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్టామ్ వాటర్ డ్రైనేజీ పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసుల తో కలిసి శనివారం పరిశీలించారు.రూ.79 లక్షలతో స్టామ్ వాటర్ డ్రైనేజీ, రూ.1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు కోరిన వెంటనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయిస్తానని మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించి పనులు కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించిన రజిత గారు, నాణ్యతలో రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. “రేవంతన్న ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. ఉప్పల్ ప్రజల కష్టం తీర్చడమే మా లక్ష్యం. వర్షాకాలంలో నీరు నిలవకుండా డ్రైనేజీ, గుంతలు లేని రోడ్ల కోసమే ఈ నిధులు. ఇది ఇందిరమ్మ రాజ్యం, ఇది ప్రజా పాలన” అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గోవింద్ కుమార్ స్వామి, పి. రామచందర్, గోవిందు, టి. మల్లేష్, ఎం. సుధాకర్ రెడ్డి, అక్కు రవి, టి. శ్రీనివాస్ రెడ్డి, పెంచలయ్య, సుబ్బారెడ్డి, సంధ్య, రాజయ్య గౌడ్, రాజు, నరేందర్, నాంపల్లి వెంకన్న, సిహెచ్ రమేష్, పి. నరేష్, సాయి, వెంకటేష్, సంపత్, రాజు, హరీష్, ఉపేందర్, ఎస్. రామస్వామి, ఎం. రాములు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్, శాంతి నగర్ యువతకు వాలీబాల్ కిట్‌ను అందించినా నాయకులు దిలీప్..





**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ లో జవహర్ నాగర్ లోని శాంతి నాగర్ యువతకు క్రీడలను ప్రోత్సహించే సందర్భంగా కిట్లను యువ నాయకుడు దిలీప్ బహుమతిగా అందించారు. దిలీప్ మాట్లాడుతూ.. యువత క్రీడల ద్వారా శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉత్సాహంగా ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమని పేర్కొంటూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటుందని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు సహకారం అందించడంలో తన వంతు కృషి కొనసాగుతుందని బి అర్ ఎస్ నేత దిలీప్ హామీ ఇచ్చారు.

# తాండాల ప్రజల ఆరోగ్య సమస్యల పై శంభీపూర్ కృష్ణ ఆందోళన

**అనారోగ్య బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేత**
**అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా**
**వాయు కాలుష్యం, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు**
**మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ పరిధిలో గాగిల్లాపూర్ తాండా, దుండిగల్ తాండాలకు చెందిన అనారోగ్య బాధితులను బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ శుక్రవారం పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్‌తో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గాగిల్లాపూర్ తాండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జగన్ నాయక్ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, దుండిగల్ తాండాకు చెందిన కాట్రోత్ లక్ష్మణ్ నాయక్ కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధులతో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన శంభీపూర్ కృష్ణ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లక్ష్మిబాయి, ఫకీరా రాజు నివాసాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాండా ప్రజలు తమ సమస్యలను శంభీపూర్ కృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వాయు కాలుష్యం, కలుషిత తాగునీటి కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాండా ప్రాంతాల్లో స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు అమర్‌సింగ్ నాయక్, వెంకటేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, హనుమంతు, నర్సింగ్ నాయక్, కుమార్ నాయక్, రాజు నాయక్, వాసు నాయక్, పటేల్ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపద నిర్వహణలో విశిష్ట సేవలకు నేతాజీ పురస్కారం

**అర్హులైన వ్యక్తులు, సంస్థల నుంచి నామినేషన్ల ఆహ్వానం**
**విపత్తు నిర్వహణలో విశేష కృషికి జాతీయ స్థాయి గుర్తింపు**
**స్వీయ, మూడవ పక్ష నామినేషన్లకు అవకాశం**
**ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదికలో దరఖాస్తుల స్వీకరణ**




**కొంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** విపత్తు నిర్వహణ రంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను గుర్తించి ప్రోత్సహించేందుకు కేంద్ర గృహ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రదానం చేసే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆపద నిర్వహణ పురస్కారానికి నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు కొంపల్లి సర్కిల్-56 డిప్యూటీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రకటిస్తారని పేర్కొన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించిన సిద్ధత, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరావాసం, నివారణ, ప్రమాద ప్రభావాల తగ్గింపు, పరిశోధన, ఆవిష్కరణలు, సామర్థ్య వృద్ధి వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ పురస్కారం ద్వారా సత్కరిస్తారని తెలిపారు. వ్యక్తిగత విభాగంలో ప్రశంసా పత్రం, పతకం అందజేయగా, సంస్థాగత విభాగంలో ప్రశంసా పత్రం, ఫలకాన్ని ప్రదానం చేస్తారని వెల్లడించారు. నామినేషన్లు ఏడాది పొడవునా జాతీయ పురస్కారాల వేదిక ద్వారా స్వీకరిస్తారని, స్వీయ నామినేషన్లతో పాటు మూడవ పక్షం ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. విపత్తు నిర్వహణ రంగంలో విశేష కృషి చేసిన అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియా ప్రతినిధులను డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఘట్కేసర్ సర్కిల్ లో గాంజా అమ్ముతున్నా వ్యక్తుల అరెస్ట్

**కోర్టులో హాజరు పరిచినా పోలీస్ అధికారులు**






**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు. వివరాలలోకి వెళితే ఖమ్మం పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు వారి పేర్లుఇలా ఉన్నాయి. ఒక్కరు ధనుష్ మరియు రెండవ వ్యక్తి లోకేష్ . వీరికి గాంజా అలవాటు పడి ఇరువురు గాంజా తాగుతూ అలాగే గాంజా అవసరమైన వారికి అమ్మలని ఉద్దేశంతో కొంత గాంజాను ఆంధ్ర నుండి తీసుకుని వచ్చి ఘట్కేసర్ పట్టణంలో ఒక ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ వారు తాగుతూ అవసరమైన వారికి అమ్ముతున్నారని సమాచారం రావడంతో పోలీసు వారు పట్టుకుని విచారించగా వారి వద్ద నుండి ఒక కేజీ 70 గ్రాములు గంజాయి లభించినది దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు అని పోలీస్ అధికారులు తెలిపారు.వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు అని పోలీస్ అధికారులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

- నివాస కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ
- వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆహ్వాన పత్రాల అందజేత
- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ
- కుత్బుల్లాపూర్ అభివృద్ధికి వివేకానంద్ కృషి ప్రశంసనీయమని నాయకుల అభినందనలు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** ప్రజా సంక్షేమమే పరమావధిగా భావిస్తూ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను శుక్రవారం ఆయన నివాస కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళు ్లు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల సమస్యలు, అవసరాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సంక్షేమం కోసం పనిచేయడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమర్థ అమలుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సేవలను అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని వారు పేర్కొన్నారు.



# శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈగల్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** పై అధికారుల ఆదేశానుసారం శుక్రవారం శంకర్ పల్లి మొకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఈగల్ టీమ్ సమక్షంలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించి మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నచిన్న వ్యాపార దుకాణాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలను సందర్శించి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఫ్యూచర్ సిటీ కమిషనరేట్కు చెందిన నార్కోటిక్స్ డిటెక్షన్ డాగ్ “తేజ” , దాని హ్యాండ్లర్ కె. ఆంజనేయులు, ఆర్ఎస్ఐ రాము, మోకిల పద్మ సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అక్రమంగా మాదక ద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని దుకాణదారులు, ప్రజలకు సూచించారు.

# చిర్యాల లో భూవివాదానికి సంబంధించిన హత్యాయత్నం కేసులో మరో 14 మంది నిందితుల అరెస్ట్..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్యాల గ్రామం, సర్వే నెం.156 భూమి వివాదానికి సంబంధించి నమోదైన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితులు ఏ1 పల్లె భద్రరెడ్డి, ఏ2 బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏ3 పంజా సంజయ్ కుమార్‌లను ఇప్పటికే తేది 07.06.2026 న అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించగా, తదుపరి దర్యాప్తులో భాగంగా ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న మరో 14 మంది నిందితులను ఈ రోజు కీసర పోలీసులు అరెస్ట్ చేశారు.

**అరెస్టు చేయబడిన నిందితుల వివరాలు:**
A4 పందేటి రాజా A5 బుఖ్య రమేష్ A6 గొల్లేరు నాగరాజు A7 మరుత రాజశేఖర్ A8 బంధాల ప్రవీణ్ A9 హత్వాల అజయ్ కుమార్ A10 దొంతి నాగ సందీప్ A11 కుంట శ్రీనివాస్ A12 సయ్యద్ అజాం A13 జమీల్ ఖాన్ A14 అబ్దుల్ నదీం A15 ధర్మారపు ప్రియాంక A16 తన్నేరు శ్రావంతి A17 పిండి సుజాత

దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ప్రధాన నిందితులు A1 పల్లె భద్రరెడ్డి, A2 బొల్లంపల్లి శ్రీనివాస్ రెడ్డి, A3 పంజా సంజయ్ కుమార్‌లతో కలిసి పై నిందితులు భూవివాద నేపథ్యంలో చిర్యాల గ్రామంలోని వివాదాస్పద భూమి వద్దకు చేరుకుని, అక్కడ విధులు నిర్వహిస్తున్న వాచ్‌మన్ గోదుగు సాయికుమార్‌పై, అలాగే అతనిని రక్షించేందుకు వచ్చిన బాధితులు మరియు సాక్షులపై ఇనుప రాడ్లు, హ్యామర్లు, కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. ఈ ఘటనలో గాయపడిన బాధితుల వాంగ్మూలాలు, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు మరియు ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుల ప్రమేయం బయటపడింది. అనంతరం ప్రత్యేక పోలీసు బృందాలు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరచినారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించిన జవహర్‌నగర్ ఏసీపీ శ్రీ చక్రపాణి, కీసర ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్కపల్లి ఆంజనేయులు, దర్యాప్తు అధికారి ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు కీసర పోలీసు సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు. ఈ కేసులో మరికొంత మంది నిందితులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది.

**ప్రజలకు విజ్ఞప్తి:**
ఎటువంటి సివిల్ లేదా భూ వివాదాలైనా కోర్టులు లేదా రెవెన్యూ చట్టాల పరిధిలో పరిష్కరించుకోవాలి. భూ వివాదాల విషయంలో అసాంఘిక శక్తుల సహాయం తీసుకోవడం, రౌడీలను సమీకరించి ప్రత్యర్థి వర్గాలపై దాడులకు పాల్పడడం వంటి చర్యలను పోలీసులు తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా, భూమి యాజమాన్యంతో ఎటువంటి సంబంధం లేకుండా డబ్బుకు ఆశపడి ఇటువంటి గొడవల్లో పాల్గొనే వ్యక్తులు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కొని జైలుపాలయ్యే అవకాశం ఉంది. అదనంగా, వారి పై రౌడీ షీట్లు కూడా తెరవబడతాయి. అని సి. హెచ్. శ్రీధర్ ఐపిఎస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి జోన్, మల్కాజ్గిరి కమిషనరేట్ తెలిపారు.

# తూముకుంట ఆలయంలో శ్రీశ్రీ స్వయంభూ సింహ ముఖ వెంకటేశ్వర స్వామి ఆలయం లో అన్నదానం నిర్వహించిన మాజీ బోర్డు మెంబర్ ప్యారసాని శ్యాం కుమార్



**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్ కంటోన్మెంట్ /**.బొల్లారం తుంకుంట లోని శ్రీ శ్రీ శ్రీ స్వయంబు :సింహ ముఖ శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి... స్వామి వారికి ఉదయం నుంచి మధ్యాహన్నం వరకు ప్రత్యేక పూజలు జరిగాయి.. అనంతరం కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు ప్యారా సాని లిశ్రీ శ్యామ్ కుమార్ గారు... ప్యారసాని శ్రీమతి భాగ్య శ్రీ శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో మహా అన్నదానం జరిగింది.. అనంతరం శ్యాంకుమార్ మాట్లాడుతూ ఇక్కడకు వచ్చి మొకుంటే కోరిన కోరికలు తీర్తయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.సుమారు రెండు వేల మంది భక్తులు అన్నదానం లో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.. కార్యక్రమం లో వేణుగోపాల్. రాజా రెడ్డి. ఉమేష్. వినోద్. నరేందర్. సంతోష్ లు పాల్గొన్నారు...

# వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కల్పించాలి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...







**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** శనివారం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో పర్యటించిన అనంతరం వార్డ్ కార్యాలయంలొ నిర్వహించిన సమావేశంలో.....భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక చిన్నపాటి వర్షానికే వరద నీరు ఇళ్లలోకి చేరుతుందని, అర్ధరాత్రి వేళలో లో ప్రెజర్ తో త్రాగునీటిని సరఫరా చేయడం వల్ల త్రాగడానికి నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని, అదేవిధంగా తమ జీవనోపాధి కోసం డబ్బాలను ఏర్పాటు చేసుకొని చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటే అధికారులు డబ్బాలను తొలగించాలంటూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారని రాజీవ్ గృహకల్ప వాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ....రాజీవ్ గృహకల్ప సముదాయంలో ఉండేది అధికంగా పేదలేనని, జీవనోపాధి కోసం కూలి పనికోసం, ఉద్యోగాలకు కోసం నగరానికి వెళ్లి వచ్చే ప్రైవేటు ఉద్యోగులు అర్ధరాత్రి వేళల్లో లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి సరఫరా వేళల్లో మార్పులు చేసి అర్ధరాత్రి వేళల్లో కాకుండా సాయంత్రం వేళల్లో నీటిని విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలను, ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రాజీవ్ గృహకల్ప సముదాయం సంక్షేమ సంఘాల సభ్యులు, గృహకల్ప వాసులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతాం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...







**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** శనివారం సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట లోని లహరి గ్రీన్ పార్క్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న పట్టణీకరణకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను కల్పిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సందర్భంగా లహరి గ్రీన్ పార్క్ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సునీతా మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తెర అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెలగపూడి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, సభ్యులు మురళి, ప్రశాంత్, కాటం శ్రీనివాస్, నాయకులు ఎస్వి.సురేందర్ రెడ్డి, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో గాలి ధాటికి పలు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి ఓ విద్యుత్ స్తంభం బైక్ పై పడడంతో బైక్ నుజ్జు నుజ్జు అయ్యింది



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ ఆదర్శ్ నగర్ లో సాయంత్రం గాలి వానకు పలు విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకు ఒరిగాయి. మోయిన్ ప్లంబర్ ఇంటిముందు, సింగాపురం రామచందర్ ఇంటి ముందర విద్యుత్ స్తంభాలు నేలకోరిగాయి. ఓ స్తంభం బైక్ పై పడటంతో బైక్ నుజ్జునుజు అయింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సాయంత్రం నుండి శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో, మండల పరిధిలోని పలు గ్రామాలలో రాత్రి వరకు వర్షం కురిసింది.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర ఆగ్రహం

**విప్ పదవికి తగిన బాధ్యతలు నిర్వర్తించకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపణ**
**రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కలవకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్)పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ విప్‌గా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం సాధిస్తూ శాసనసభ వ్యవహారాలను సజావుగా నడిపించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ బాధ్యతలను విస్మరించి బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో విప్ పదవికే కళంకం తెస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు విత్తనాలు, ఎరువుల కొరతతో పాటు పండించిన పంటలకు సరైన ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివేకానంద్ అన్నారు. రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతుండగా ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయాలకే పరిమితమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన సమయంలో రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన బలాన్ని చాటుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు. అధికార దుర్వినియోగం, ధనబలం, అధికార బలం ఉన్నప్పటికీ ప్రజలు కాంగ్రెస్ వైపు లేరని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ఇప్పటికీ కేసీఆర్ నాయకత్వానికే ఆదరణ ఉందని వివేకానంద్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను ఎవరూ విస్మరించలేరని, ఆయనపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వంటి నాయకులపై మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నేతలు తమ స్థాయిని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై స్పందించి ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ విప్‌కు సూచించారు. అంతేకాకుండా, రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ మరింత బలంగా నిలుస్తుందని వివేకానంద్ ధీమా వ్యక్తం చేశారు.

# స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ పుష్పగుచ్ఛంతో నిర్మల జగ్గారెడ్డి కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణార్థులందరూ కరతాళధ్వనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థినులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్‌తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థినులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ గారు సంస్థ కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. SBI ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో గ్రామీణ యువతకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని, శిక్షణతో పాటు భోజన, వసతి (హాస్టల్) సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. సంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం మంది స్వయం ఉపాధి లేదా ఉపాధి అవకాశాలు పొందుతూ జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు. ఈ విషయాలను తెలుసుకున్న నిర్మల జగ్గారెడ్డి సంస్థ సేవలను ప్రశంసిస్తూ,

గ్రామీణ యువత అభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ ను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. "ఆడపిల్ల అభల కాదు... ఆది పరాశక్తి" అని కొనియాడుతూ, ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా ప్రశ్నించాలని, తమ హక్కుల కోసం నిలబడాలని సూచించారు. శిక్షణార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను మధ్యలో వదిలేయకుండా నిరంతరం సాధన చేస్తూ స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి సేవలను స్మరించుకుంటూ, ఆమె నాయకత్వం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహిళలు తమ ప్రతిభను నమ్ముకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శిక్షణార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ నాయక్, సంస్థ కో-ఆర్డినేటర్లు శివశంకర్, నర్సింలు, జేఆర్పీ లక్ష్మీప్రియ, దుర్గ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలందించారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మాద్రి పృథ్వీరాజ్ సేవాభావాన్ని భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్, జేఏసీ చైర్మన్ వంగరి అశోక్ , ఎల్లారెడ్డి, ప్రవీణ్ , సంతోష్ , శ్రావణ్ , చంద్రశేఖర్ మరియు శాంతినగర్ వాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో లైన్‌మెన్ రంజిత్ మృతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామానికి చెందిన తలారి రంజిత్ కుమార్ (34), TGSPDCLలో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం 13-06-2026 ఉదయం సుమారు 09:20 గంటల సమయంలో గ్రామానికి చెందిన గౌండ్ల భర్తయ్య పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోయిందని సమాచారం అందడంతో దానిని అమర్చేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఫ్యూజ్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి 11 కేవీ విద్యుత్ లైన్‌కు కుడి చేయి తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే సహచరులు, స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విధి నిర్వహణలో ఉండగానే జరిగిన ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు , గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేస్తున్నాం అన్నారు.

# నర్సాపూర్ సాయి కృష్ణ గార్డెన్స్ లో బూత్ లెవెల్ ఏజెంట్స్ ప్రత్యేక శిక్షణ శిబిరం



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో శ్రీ సాయి కృష్ణ గార్డెన్ లో నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల ప్రత్యేక శిక్షణ శిబిరంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన SIR కార్యక్రమంపై ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, హాజరై SIR ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ విధానం, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన బాధ్యతలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమని, ప్రతి బూత్ స్థాయిలో దీూలు అప్రమత్తంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు దీూలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించే నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ తరపున నియమితులైన దీూలు వారితో సమన్వయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, SIR ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, నకిలీ ఓట్లు మరియు డబుల్ ఓట్ల తొలగింపుపై దృష్టి పెట్టాలని, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, గాంధేయవాది శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు నిరసనగా నర్సాపూర్ పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తదుపరి నర్సాపూర్ మండలంలోని చిన్న చింతకుంట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల భూమిపూజ కార్యక్రమంలో కాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి , నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజు లక్ష్మీ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# అందాల.. దివి

కొత్త ఫొటో షూట్‌లో మెరుపులు

తెలుగు టాప్ రియాలిటీ షో 'బిగ్ బాస్' ద్వారా ప్రేక్షకుల మనసు దోచుకున్న అందాల భామ దివి వాద్య. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు ఇప్పుడు నెట్టింట మంటలు పుట్టిస్తున్నాయి. డస్టీ పింక్ కలర్ లేస్ డ్రెస్‌లో దివి ఇచ్చిన హాట్ అండ్ క్యూట్ పోజులు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. "కేవలం నీ గురించే ఆలోచిస్తున్నా!" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. దివి వాద్య తాజా ఫోటోషూట్‌లో సరికొత్త లుక్‌తో మెరిసిపోయింది. దట్టమైన పచ్చని చెట్ల మధ్య, ప్రకృతి ఒడిలో ఆమె దిగిన క్లోజప్ పోర్ట్రెయిట్ ఫోటోలు అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆమె సాఫ్ట్ అండ్ ఇంటెన్స్ కంటిచూపు, ఆగ్లామరస్ ఎక్స్‌ప్రెషన్స్ చూసేవారిని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇక ఈ ఫోటోల్లో దివి కాన్ఫిడెన్స్, నేచురల్ బ్యూటీ స్పష్టంగా కనిపిస్తూ నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఈ స్పెషల్ షూట్ కోసం దివి డిజైనర్ డ్రెస్ ను ఎంచుకుంది. 'ఇక డస్టీ పింక్ కలర్ లేస్ హాల్టర్‌నెక్ టాప్ లో ఆమె ఎంతో అందం గా కనిపిస్తోంది. ప్రముఖ ఫొటోగ్రాఫర్ హైందవి తన కెమెరా నైపుణ్యంతో దివి అందాన్ని మరింత అందంగా స్క్రీన్‌పై ఆవిష్కరించారు. ఇక ట్రెండీ అవుట్‌ఫిట్, పర్‌ఫెక్ట్ లైటింగ్ కలసి ఈ ఫోటోషూట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. బిగ్ బాస్ హౌస్ నుండి బయటకు వచ్చిన తర్వాత దివి ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. వరుస ఆఫర్లతో బిజీగా మారిన ఈ బ్యూటీ, అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ 'పుష్ప: ది రైజ్' సినిమాలో ఒక స్పెషల్ సాంగ్‌లో మెరిసి ప్రేక్షకులను అలరించింది. కేవలం సినిమాలే కాకుండా, క్రేజీ వెబ్ సిరీస్‌లు, బ్రాండ్ ప్రమోషన్లతో సోషల్ మీడియాలో ఎప్పుడూ హైపర్ యాక్టివ్‌గా ఉంటూ తన ఫ్యాన్ బేస్‌ను పెంచుకుంటోంది.



# దిశా.. గ్లామర్

సెక్సీ డ్రెస్సులో బోల్డ్ లుక్

బాలీవుడ్ గ్లామర్ క్వీన్ దిశా పటానీ తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. దిశా నటించిన భారీ మల్టీస్టారర్ చిత్రం వెల్‌కమ్ టు ది జంగిల్ ట్రైలర్ లాంచ్ వేడుకలో దిశా సరికొత్త లుక్‌తో మెరిసిపోయింది. ఈ వేడుక కోసం లైమ్-గ్రీన్ డ్రెస్ ధరించి సమ్మర్ వైబ్స్‌ను ప్రతిబింబిస్తూ అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలో దిశా పటానీ జేడెడ్ లండన్ బ్రాండ్‌కు చెందిన గ్లామరస్ డ్రెస్‌లో ధగధగలాడిపోయింది. బాడీ హగ్గింగ్ సిల్హౌట్‌తో ఉన్న ఈ దుస్తులకు నడుము భాగంలో ఉన్న కట్-అవుట్స్, థై-హై స్లిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దుస్తులంతటా ఉన్న మెరుపులు, నడుము భాగంలో ఉన్న మెష్ డిజైన్ దిశా లుక్‌కు మరింత డ్రామాను, బోల్డ్ గ్రేస్‌ను జోడించాయి. అలాగే స్పాగెట్టి స్ట్రాప్స్, స్కూప్ నెక్ లైన్ ఈ బోల్డ్ దుస్తులకు కాస్త సున్నితమైన స్పర్శను అందించాయి. ఈ బ్రైట్ గ్రీన్ కలర్ డ్రెస్ అందాన్ని మరింత ఎలివేట్ వేయడం కోసం దిశా తన యాక్సెసరీస్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంది. కేవలం బంగారు వర్ణపు బ్రాస్‌లెట్స్‌తో తన లుక్‌ను సింపుల్‌గా ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. మెరిసే లైమ్-గ్రీన్ దుస్తులే వేడుకలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచేలా దిశా ప్లానింగ్ సూపర్బ్. 33 ఏళ్ల ఈ సోయగం తన స్టైలింగ్‌తో ఫ్రెష్‌నెస్‌ను.. ఇటు నైట్ పార్టీకి సరిపడే గ్లామర్‌ను సమంగా పండించింది. ఓవరాల్‌గా ఈ లుక్ ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

• మనల్నెవడ్రా ఆపేది

# ఓజీ–2 కు.. గ్రీన్ సిగ్నల్

### కొత్త మూవీకి ఓకే చెప్పిన పవన్

- అధికారికంగా ప్రకటించిన పవర్ స్టార్
- ప్రస్తుతం నాని మూవీతో సుజీత్ బిజీ
- ఆ సినిమా తర్వాత ఓజీ 2కు క్లాప్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. సుజీత్ దర్శకత్వంలో వచ్చిన 'ఓజీ' బాక్సాఫీస్ వద్ద సందడి చేసిన సంగతి తెలిసిందే. అయితే, అప్పటి నుంచే ఈ సినిమాకు పార్ట్ 2 ఉంటుందా లేదా అన్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ స్వయంగా ఈ ప్రాజెక్ట్‌పై క్లారిటీ ఇవ్వడంతో మెగా ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. గ్యాంగ్‌స్టర్ డ్రామాగా రాబోతున్న 'ఓజీ 2' కోసం ఇప్పుడు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో 'ఓజీ 2' రావడం కష్టమే అని చాలా మంది అనుకున్నారు. కానీ, అభిమానుల ఆశలను నిజం చేస్తూ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చేసింది. ఇక పవన్ కల్యాణ్ ఇచ్చిన మాట ప్రకారమే ఈ సీక్వెల్ ఉంటుందని, దీనిపై ఎటువంటి సందేహాలు అక్కర్లేదని 'పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' ట్వీట్ చేయడంతో సోషల్ మీడియాలో ఈ న్యూస్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చలు మొదలవ్వాల్సి ఉంది. దర్శకుడు సుజీత్ ఇప్పుడు విదేశాల్లో ఉన్నట్లు సమాచారం. ఆయన తిరిగి వచ్చిన వెంటనే పవన్‌తో చర్చలు జరిపి, సినిమా ఎప్పుడు మొదలవుతుంది? షూటింగ్ ప్లాన్ ఏంటి? అనే విషయాలపై స్పష్టత ఇస్తారని తెలుస్తోంది. సుజీత్ స్టైలిష్ టేకింగ్‌కు పవన్ మేనరిజమ్స్ తోడైతే స్క్రీన్ మీద మ్యాజిక్ ఎలా ఉంటుందో ఫ్యాన్స్‌కు ఇప్పటికే అర్థమైంది. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నానితో బ్లడీ రోమియో ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పట్టాలెక్కింది. ఈ చిత్రం పూర్తయిన తర్వాతే సుజీత్ పూర్తిగా 'ఓజీ 2' పనులపై దృష్టి పెడతారని సినీ వర్గాల టాక్. పవన్ ఫ్యాన్స్ కూడా సుజీత్ తన ప్రస్తుత కమిట్‌మెంట్స్ ముగించుకుని, పూర్తి ఎనర్జీతో ఓజీ సీక్వెల్ ను తెరకెక్కించాలని కోరుకుంటున్నారు.



# పనికిరాని.. అభిమానం!

### ట్రోలర్స్‌కు పూజా కౌంటర్

- ఫాలోవర్స్‌కు, కలెక్షన్లకు సంబంధం లేదు
- సక్సెస్ లేదన్న కామెంట్స్‌పై క్లారిటీ

బుట్టబొమ్మ పూజా హెగ్డే కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతోంది. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు ఆమెను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇప్పటివరకు వీటిపై సైలెంట్‌గా ఉన్న పూజ, తాజాగా గట్టిగా నోరు విప్పింది. సోషల్ మీడియాలో ఉండే ఫాలోయింగ్‌కు, సినిమాల కలెక్షన్లకు అస్సలు సంబంధం ఉండదని, అక్కడ వచ్చే నంబర్లు బాక్సాఫీస్ హిట్‌లను డిసైడ్ చేయలేవంటూ ట్రోలర్లకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. పూజా హెగ్డే తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ ప్రాక్టికల్‌గా మాట్లాడింది. "నాకు ఇన్‌స్టాగ్రామ్, ఇతర అకౌంట్లలో 30 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. అంత మాత్రాన నా సినిమా రిలీజ్ అయినప్పుడు థియేటర్లలో 30 కోట్ల టికెట్లు అమ్ముడవుతాయని అనుకోవడం తప్పు. సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది కేవలం ఒక నంబర్ మాత్రమే. అది ఎప్పటికీ ఒక సినిమా సక్సెస్‌ను మార్చలేదు" అని పూజ క్లారిటీ ఇచ్చింది. ఇండస్ట్రీలోని అసలైన స్టార్‌డమ్ గురించి పూజ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "సినిమా ఇండస్ట్రీలో కొంతమంది నటులకు సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల మంది ఫాలోవర్లే ఉండొచ్చు. కానీ థియేటర్లలో వారి సినిమాలకు ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. ఇక బాక్సాఫీస్ దగ్గర వందల కోట్లు వసూలు చేస్తారు. వారే నిజమైన సూపర్ స్టార్లు. సినిమాలకు కలెక్షన్లు ముఖ్యమే కానీ, ఇలాంటి ట్రోల్స్ కాదు" అని పూజా వివరించింది.



# ఎమోషనల్ భోగి!

- తెరకెక్కుతున్న క్లైమాక్స్ సీన్స్
- ఏకదాటిగా 20 రోజులు నాన్ స్టాప్ షూటింగ్



చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్ లో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ ఇద్దరికీ ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర ఒక సాలిడ్ సక్సెస్ అందుకోవడం చాలా అవసరంగా. శర్వానంద్ వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్నా లాంగ్ రన్ లో పెద్ద కమర్షియల్ హిట్ పడి చాలా కాలమైంది. అటు సంపత్ నంది కూడా తన పాత ఫార్ములాలను పక్కనపెట్టి ఈసారి సరికొత్త రా అండ్ రస్టిక్ జోనర్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. లేటెస్ట్ గా ఈ సినిమాకు సంబంధించిన ఒక భారీ షెడ్యూల్ అప్డేట్ బయటకు వచ్చింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆఖరి షెడ్యూల్ ను ఇటీవల ప్రారంభించారు. ఒక భారీ స్పెషల్ సెట్ లో సినిమాకు కీలకమైన హై వోల్టేజ్ ఎమోషనల్ యాక్షన్ క్లైమాక్స్ సీక్వెన్స్ ను ప్లాన్ చేశారు. దాదాపు 20 రోజుల పాటు సాగే ఈ లాంగ్ షెడ్యూల్ తో సినిమా మేజర్ టాకీ పార్ట్ ముగియనుంది. రిలీజ్ చేసిన వర్కింగ్ స్టిల్స్ గమనిస్తే ఈ వాతావరణం అంతా ఒక పీరియాడిక్ డిఫరెంట్ బ్యాక్‌డ్రాప్ లో కనిపిస్తోంది. ఆధ్యాత్మికతతో కూడిన ఇంటెన్స్ ఎలిమెంట్స్ తో ఈ క్లైమాక్స్ షూట్ జరుగుతోంది. సెట్ లో పెద్ద త్రిశూలాలు, ఎర్రటి తోరణాలు, కాళికా దేవి విగ్రహం లాంటివి కనిపిస్తుండటంతో కథలో ఏదో బలమైన రివెంజ్ డ్రామా ఉండబోతోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794